తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 186 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 11 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-



- 15మంది విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థత
- చికిత్స కోసం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు
- వచ్చిన గంట తర్వాత చికిత్స పొంది న ఐదుగురు కడుపులో మళ్ళీ నొప్పి
- భోజనం వడ్డించడంలో నిర్లక్ష్యం



## మరోసారి గిరిజన హాస్టల్‌లో
# ఫుడ్ పాయిజనింగ్

**శాసనసభ / హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లా, తాండూరు పట్టణం సాయిపూర్‌లోని గిరిజన బాలికల వసతిగృహంలో 15మంది విద్యార్థిను లు మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థత కు గురయ్యారు.గమనించిన ఇన్‌ఛార్జి విశ్వకుమారి స్థానిక ఉపాధ్యాయుల సహకారంతో వారిని చికిత్స కోసం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం వారిని మళ్లీ వసతిగృహానికి తీసుకొచ్చారు. వచ్చిన గంట తర్వాత చికిత్స పొందిన ఐదుగురు కడుపులో మళ్ళీ నొప్పి వస్తుందంటూ చెప్పడంతో వారిని మాతాశిశు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. గిరిజన వసతి గృహంలో మొత్తం 30 మంది విద్యార్థినులు ఉంటున్నారు. భోజనం వడ్డించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ స్థానిక వసతి గృహం, పాఠశాల ఇన్‌ఛార్జి వంట మనుషులను హెచ్చరించినా పట్టించుకోలేదని విద్యార్థినులు చెబుతున్నారు. విద్యార్థిను లు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌కు విన్నవించడంతో ఆయన వెంటనే తహసిల్దార్ తారాసింగ్ కు సమాచారం చేరవేశారు. వెంటనే ఆసుపత్రికి బయలుదేరి జరిగిన ఘటన పైన ఆరా తీశారు. వీరితోపాటు స్థానిక కౌన్సిలర్లు రత్నమాల, నీరజ రెడ్డి, మార్కెట్ కమి టీ ఛైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నర్సింలు వసతి గృహాన్ని సందర్శించి వి ద్యార్థినులతో మాట్లాడారు. అనంతరం అక్కడి పరిసరాల తోపాటు భోజనశాలను సైతం పరిశీలించారు. విద్యార్థుల కు భోజనం వడ్డించడంలో వంట నిర్వాహకులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జైపూర్‌కు వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి



**శాసనసభ / హైదరాబాద్ :** సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం జైపూర్‌కు వెళ్లినట్టుగా తెలిసింది. తన బంధువులకు సంబంధించిన శు భకార్య ఉండడంతో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి జైపూర్‌కు బయలుదేరి వెళ్లినట్టుగా సమాచారం.నేడు సాయంత్రం వరకు జైపూర్‌లో ఉండి అక్కడి నుంచి సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నట్టుగా తెలిసింది. సిఎం రేవంత్‌రెడ్డి రెండు రోజుల పాటు (12, 13 తేదీల్లో) ఢిల్లీలో పర్యటించనున్నట్టుగా తెలిసింది.ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఏఐసిసి పెద్దలను కలిసి రేవంత్ రెడ్డి చర్చించనున్నట్టుగా తెలిసింది. కాగా, సిఎం ఢిల్లీ పర్యటనలో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా పాల్గొననున్నట్టుగా సమాచారం. అలాగే కేంద్రమంత్రులతో సమావేశమై రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులపై పలు వినతులను సిఎం రేవంత్‌రెడ్డి అందచేసే అవకాశం ఉందని సమాచారం.

# 'ప్రజావాణి' కార్యక్రమాన్ని కొనసాగిస్తాం
## భట్టివిక్రమార్క స్పష్టీకరణ



4

- ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నాయని వెల్లడి
- ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది తమ లక్ష్యమన్న భట్టివిక్రమార్క
- ప్రజల కోసమే ఉన్నామనే భావన అధికారులు కల్పించాలని సూచన

## విగ్రహాల మీద ఉన్న ధ్యాస
# విద్యార్థుల మీద లేదా..

**ఫుడ్ పాయిజన్ ఘటనలపై హరీశ్‌రావు ఆగ్రహం**

- ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస విద్యార్థులపై లేదని మండిపాటు
- సొంత జిల్లాల్లోని స్కూల్స్,గురుకులాలను కూడా పట్టించుకోవడం లేదని విమర్శ
- విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీత

మిగతా »»4లో



# రేషన్ కార్డులతో ఆర్థిక భారం
## సుప్రీం సీరియస్ - కేంద్రానికి కీలక సూచన..!



**ఢిల్లీ / శాసనసభ :** దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ కార్డుల జారీపై దాఖలైన ఓ పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేసింది.పేద ప్రజలకు వివిధ రాష్ట్రాలు ఉచితంగా కార్డలు జారీ చేస్తుంటే కేంద్రం రేషన్ ఇవ్వడంపై సుప్రీం కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో కేంద్రం తీరుపై స్పందించిన సుప్రీంకోర్టు.. కీలక సూచన చేసింది. ఇకపై దానిపై దృష్టిపెట్టాలని సూచించింది. దీంతో కేంద్రం, రాష్ట్రాలూ ఇరుకునపడ్డాయి.పేద ప్రజలకు ఉచిత రేషన్ ఇచ్చే బదులు ఉపాధి కల్పనపై దృష్టి సారించాలని సుప్రీం కోర్టు ఇవాళ కేంద్రానికి సూచించింది.ప్రజలకు ఉచిత రేషన్ అందించడం కొనసాగించడం వల్ల ప్రభుత్వాపై ఆర్థిక భారం పడుతుందని సుప్రీంకోర్టు గుర్తుచేసింది.భారీ స్థాయిలో ఉచిత రేషన్ అందిస్తూ పోతే రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టడానికి రేషన్ కార్డుల జారీని కొనసాగిస్తాయని, ఎందుకంటే ధాన్యాలను అందించే బాధ్యత కేంద్రంపై ఉందని వారికి తెలుసని వ్యాఖ్యానించింది. »»4లో

## అధైర్యపడొద్దు..మీ అందరికీ
# అండగా నేనున్నా..
## ఆశా వర్కర్‌లకు కేటీఆర్ భరోసా



**శాసనసభ / హైదరాబాద్ :** ఆశా వర్కర్లపట్ల తెలంగాణ పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లిన ఆయన.. సోమవారం పోలీసుల దాడిలో గాయపడిన ఆశావర్కర్లను పరామర్శించా రు.అనంతరం ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసిన ఆశావర్కర్లపై పోలీసులు దౌర్జన్యం చేశారని అన్నారు.ఒక రకంగా చెప్పాలంటే ఆశావర్కర్లపట్ల సోమవారం ఒక దుశ్శాసన పర్వమే కొనసాగిందని మండిపడ్డారు. »4లో



**శాసనసభ / హైదరాబాద్ :** దళారుల మాయాజాలంతో టమాటా పండించిన రైతన్నలు విలవిలలాడుతున్నారు. టమాటా ఏ రూ.1కి దారుణంగా పతనమైంది. ఇందుకు గల కారణాలనేకం. నిన్న మొన్నటి వరకూ టమాటా ఓ మోత మోగించింది. కొనాలంటేనే భయపడేలా చేసింది. సెంచరీ కొట్టి టమాటా సామాన్యులకు సవాల్ విసిరింది. ఆ తర్వాత చాలా రోజుల వరకూ అరవై రూపాయలు, కొద్దిరోజుల నుంచి నలభై రూపాయలు పలుకుతోంది.

4లో

## దళారుల మాయాజాలంతో టమాటా
# టమాటా ఏ రూ.1

## రాహుల్ గాంధీ భవితవ్యంపై నీలినీడలు..
# ఇండియా కూటమిలో మమతకు మద్దతు.



**ఢిల్లీ / శాసనసభ :** లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీ పార్టీ అధికారంలోకి రాకుండా, ప్రధాని మోడీని గద్దె నుంచి దించాలని ప్రతిపక్షాలన్నీ కలిసి "ఇండియా కూటమి"ని ఏర్పాటు చేశాయి.

మిగతా »»4లో

# కేజ్రీవాల్‌కు ప్రభుత్వ క్వార్టర్ కేటాయింపుపై కేంద్రం కీలక ప్రకటన



**ఢిల్లీ / శాసనసభ :** ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలో ప్రభుత్వ క్వార్టర్ కేటాయిస్తామని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు.ప్రస్తుతం అన్ని రకాల బంగ్లాలు నిండిపోయి ఉన్నాయని చెప్పారు. అందుబాటులోకి రాగానే కేజ్రీవాల్‌కు వసతి కల్పిస్తామని చెప్పారు. జాతీయ పార్టీ అధినేతగా కేజ్రీవాల్ అర్హులని వెల్లడించారు. ప్రస్తుతం ఆప్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిట్టల్ ఇంట్లో కేజ్రీవాల్ నివాసం ఉంటున్నారు.ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్ జైలు కెళ్లారు. దాదాపు 6 నెలల పాటు తీహార్ జైల్లో ఉన్నారు. అనంతరం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు.

మిగతా »»4లో

# రాజీ మార్గమే - రాజ మార్గం

## చండూర్ పోలీసు స్టేషన్ లో లోక్ ఆధాలత్ అవగాహన సదస్సు



**చండూర్ డిసెంబర్ 10 (శాసనసభ న్యూస్) :** నల్గొండ జిల్లా కోర్టు లో తేదీ: 14.12.2024 రోజున జాతీయ మెగా లోకథలత్ ఉన్నందున, మంగళవారం రోజు అనగా తేదీ:10.12.2024 న యస్.ఐ.ఎన్.వెంకన్న,సిబ్బంది ఆద్వర్యం లో అవగాహన కార్యక్రమం చండూర్ పోలీసు స్టేషన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న చిన్న కారణాలతో గొడవలు పడి కేసులు పెట్టుకున్నవారు. రాజీ పడడానికి ఇదో మంచి అవకాశం అని,ఈ అవకాశాని వారు సద్వినియోగం చేసుకోగలరని చండూర్ ఎస్.ఐ.ఎన్. వెంకన్న తెలిపినారు.

# గ్రూప్-II పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి:కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి,డిసెంబర్ 10 (శాసనసభ న్యూస్) :** గ్రూప్-II పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో పోలీస్ నోడల్ అధికారులు,అన్ని శాఖ అధికారులతో గ్రూప్-II పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని, రెండోవ రోజు 16న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని మొత్తంగా రెండూ రోజుల పాటు నాలుగు పేపర్లు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8.30 గంటల నుండి 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తారని,



9.30 గంటల తర్వాత గేట్లు మూసి వేయబడుతాయని, ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేస్తారు. ఈ గ్రూప్- II పరీక్షకు జిల్లాలో 90 పరీక్షా కేంద్రాల్లో 56883 మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖాపరమైన అధికారులు, నోడల్ అధికారులు చేయాల్సిన పనులపై అదనపు కలెక్టర్ వివరించారు.పరీక్ష కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని,పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు,పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని,టాయిలెట్స్,త్రాగునీరు,అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని టీజీ ఆర్టీసీ అధికారులకు సూచించారు, పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, పోలీస్ నోడల్ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,నోడల్ అధికారులు,రీజినల్ కోఆర్డినేటర్లు, రూట్ ఆఫీసర్లు, ఇతర నోడల్ అధికారులు, డిపార్ట్మెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లికి పాలాభిషేకం





**చండూర్ డిసెంబర్ 10 (శాసనసభ న్యూస్):** ఘట్టుపల్ గ్రామ శాఖ ఆధర్వంలో ఈ రోజు జరిగిన తెలంగాణా తల్లి పాలాభిషేకం కార్యక్రమం లో పాల్గొన్న ఘట్టుపల్ గ్రామ శాఖ అధ్యక్షులు బండారి చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆవారి గీత శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ గోరిగే సత్తయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి అశోక్, యూత్ అధ్యక్షులు జులరీ పూరషోత్తం, కర్నాటి అబ్బయ్య, మాజీ వార్డు మెంబర్ చిలుకూరి అంజయ్య, పద్మశాలి యువజన సంగం అధ్యక్షులు పున్న కిషోర్,పున్న ఆనంద్, దోర్నాల అమరందర్, ఈశ్వరప్ప, జెల్ల అంజయ్య, చిలువేరు అయోధ్య, దుబ్బాక మల్లేష్, నరని జగన్, పగిళ్ల హనుమంతు, భీమగాని యాదయ్య, గడ్డం యాదయ్య వావిళ్ళ వెంకటేశం, జల్లావుద్దీన్, నీల నరసింహ, బర్గెల లింగయ్య, గంజి కృష్ణయ్య, గంజి వెంకటేశం, కర్నాటి శ్రీనివాస్, ఉన్న చంద్రశేఖర్, నాగేశ్వరరావు, చెరుపెల్లి నాగేష్, లనెలాంటి రాజు, పెదగాని రాములు గజవెల్లి లక్ష్మయ్య, గడ్డం హనుమంతు, లక్కు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



**చండూర్ డిసెంబర్ 10 (శాసనసభ న్యూస్) :** తెలంగాణ తల్లి అంటే కేవలం విగ్రహం కాదు. తెలంగాణ తల్లి మన ఉద్యమాల కేతనం, మన స్వాభిమాన సంకేతం. తెలంగాణ తల్లి మన అస్తిత్వ ప్రతీక. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అంటే తెలంగాణ స్ఫూర్తిని అవమానించడమే.తెలంగాణ ఆత్మగౌరవంగా నిలిచి స్వరాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లిని గౌరవించుకునేందుకు మంగళవారం రోజు చండూర్ చౌరస్తా లో తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వానికి చెప్పేది ఒకటే. ఈ మట్టి నిలుపుకున్న సాంస్కృతిక చిహ్నాలను మార్చే చేష్టలను ఎంతమాత్రం అంగీకరించేది లేదు. రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడి సాధించిన నేల ఇది. సంస్కృతి ఆత్మగౌరవాల కోసం మరోసారి ఉద్యమించేందుకు సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తొకల చంద్రకళ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గం ఉపాధ్యక్షులు పనస లింగస్వామి గౌడ్, బొడ్డు సతీష్, సిలివేరు నరేష్, వీరమల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మాలలు ఎన్ని ఎత్తు లేసిన ..వర్గీకరణ ఆగదు : మందకృష్ణ మాదిగ







**వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి**
**పార్టీ పదవుల కన్నా నా జాతి లక్ష్యమే ముఖ్యం**
**రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలి**
**మాలలకు తలొగ్గి కాంగ్రెస్ పార్టీ జాప్యాం**
**అడుగు అడుగున వర్గీకరణకు మాలలే అడ్డు**
**ప్రొఫెసర్ కాసీం**
**ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో మందకృష్ణ భారీ ర్యాలీ**
**గజమాలతో కృష్ణ మాదిగకు సన్మానం**
**సంపన్న మాలలారా.. నీచబుద్ధి మానుకో రా**
**మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం**

**ఇబ్రహీంపట్నం, యాచారం ,శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 10) :** తెలంగాణ రాష్ట్రంలో మాలలు ఎన్ని ఎత్తు లేసిన ఏ బి సి డి వర్గీకరణ ఆగదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా నుండి భారీగా ర్యాలీ నిర్వహించి ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబ్ జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఇబ్రహీంపట్నం లో మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ, ప్రొఫెసర్ కాశీం హాజరయ్యారు. బోసు పల్లి ప్రతాప్ అధ్యక్షతనతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నేతలు మాట్లాడుతూ... అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యోగ అవకాశాలు మాదిగలకు దక్కడం లేదని ఘాటుగా విమర్శించారు. లాల్ బహదూర్ శాస్త్రి రిపోర్ట్ ప్రకారం అందరికీ ఉద్యోగాలు దక్కాలని రిపోర్టును గుర్తు చేశారు. 1994 సంవత్సరం ప్రకాశం జిల్లాలో జులై 7 న ఏర్పడిన ఉద్యమం ఇప్పటికీ 30 సంవత్సరాల నుండి ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్గీకరణ పై మాదిగలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ ఉద్యమంలో టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ఎన్ని నిర్బంధాలు పెట్టిన, పోలీసులతో నాటిదెబ్బలు, జైల్లో పెట్టిన పోరాటం ఆగలేదన్నారు. 1997 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో వర్గీకరణ జరిగిందన్నారు. ఆ ప్రభుత్వంలో మాదిగలకు 22వేల ఉద్యోగాలు సాధించామని తెలియజేశారు. 2004లో వర్గీకరణకు మాలలు అడ్డుకోవడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు వర్గీకరణ పై పోరాటాలు ఆగలేదన్నారు. దేశంలో కమిషన్ ఏర్పాటు చేసిన వర్గీకరణకు అనుకూలమని రిపోర్ట్ ఇచ్చారు. కానీ మాలలే అడ్డుకోవడం జరిగిందన్నారు. మాలల పలుకుబడి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీని మాలలు శాసించే స్థాయికి ఎదిగారు. అందుకని రేవంత్ రెడ్డి తీర్మానం చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. మాలలు స్వార్థపరులు ఒక దిక్కు, 58 కులాలు ఒక దిక్కు అయినా వర్గీకరణ అడ్డుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు అనుకూలమని, మాలలు అడ్డుకోవడం వలన వర్గీకరణకు తీర్మానం ఇయ్యలేకపోతున్నారని మందకృష్ణ మండిపడ్డారు. బీసీ సంఘం నాయకుడు ఆర్ కృష్ణయ్య, మూడు పార్టీలు మారి రాజ్యసభ సభ్యుడు, ఎమ్మెల్యే పదవులు పొందారు, మాల సంఘం రాష్ట్ర నాయకుడు జూపల్లి ప్రభాకర్ ఎమ్మెల్సీ పదవి పొంది , మంత్రి అయ్యాడు. కానీ 30 సంవత్సరాల నుండి పార్టీలు రాజ్యసభ, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మందకృష్ణ మాదిగకు పదవులు అవకాశం వచ్చిన తీసుకోలేదన్నారు. నా మాదిగ జాతికి, నా మాదిగ బిడ్డలకి వర్గీకరణ లక్ష్యమని, నా కుటుంబ సభ్యులకు ఉద్యోగాలలో, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలన్నదే తన లక్ష్యమని అన్నారు. వర్గీకరణ సాధించేవరకు మాదిగలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే మూడు నెలల్లో ముఖ్యమంత్రి తీర్మానం సుప్రీంకోర్టుకు ఇవ్వలేదో తాడోపేడో తేల్చుకుంటామని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని మందకృష్ణ, ప్రొఫెసర్ కాసిం కోరారు.సంపన్న మాలల్లారా.. నీచబుద్ధి మానుకోరా అనే ఆట సుక్క రామ నర్సయ్య పాటతో సభలో చప్పట్లతో, విజిల్ తో సభ ప్రాంగణం మారుమోగింది. మాలలు ఇంత నీచమైన బుద్ధితో వర్గీకరణను అడ్డుకోవడం సరికాదని వివిధ కళారూపాలతో కళాకారుల ప్రదర్శనలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కురుపేష్, ఇందిర, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరుపుల చంద్రయ్య, నందిగామ వెంకటేష్, బండిమీద కృష్ణ, బోడ కృష్ణ, కొండ్రు ప్రవీణ్, కౌన్సిలర్లు, మంద సుధాకర్, యాచారం రవీందర్, ధనరాజ్, కంబాలపల్లి భాస్కర్, పల్నాటి సుధాకర్, మంకాల దాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియం చేసుకోవాలి

## - మాజీ ఎంపీపీ కొండూరు.భవాని పవన్ కుమార్.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 10 :** నల్లగొండ జిల్లా ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియం చేసుకోవాలని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు గోడకొండ్ల గ్రామపంచాయతీ ఆవరణలో మాల్ వెంకటేశ్వర్ నగర్ కు చెందిన పద్మావతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో చూసిన వ్యక్తులకు వారు ఇచ్చిన చిట్టి తీసుకొస్తే మూడు నెలల వరకు ఉచితంగా ఓపి చూస్తామని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగిరేకుల .గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా



నాయకులు మాస. భాస్కర్, గ్యార.పోశయ్య, డాక్టర్ . రమేష్ ,డాక్టర్ ..గణేష్, డాక్టర్ .హుస్సేన్, ఇంచార్జ్ .శ్రీనివాస్ రెడ్డి ,వెంకటేష్ ,ఓంకార్ ,రాజు ,కృష్ణ, శివ, శ్రీనివాస్, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ తల్లి వద్దురా
# తెలంగాణ తల్లి ముద్దురా

- **మార్పు మార్పు అని తెలంగాణ తల్లిని మార్చుటం సీఎం రేవంత్ రెడ్డి ముర్కత్వం**
- **యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కొని రాజు.**



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 10 :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహా రాజకీయానికి నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, బీఆర్ ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు, ఆకుల యాదగిరి. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు చిలకల బుగ్గరాములు,కౌన్సిలర్ మంద సుధాకర్,యాచారం రవీందర్,మంద సురేష్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్, కొండ్రు ప్రవీణ్ కుమార్,యువజన విభాగం మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల వినోద్,కర్నె అరవింద్,మాజీ వార్డు సభ్యులు చింతకింది వీరేష్, 6వ వార్డు అధ్యక్షులు సోప్పరి కరుణాకర్,కొండ్రు మహేష్,కానుగుల మహేష,మంద కిరణ్, యాచారం సురేష్,చెనమోని శివ,పంది మైసయ్య, జలెందర్,రవి, నాని రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


# నల్ల మంగమ్మ మృతి బాధాకరం

## - కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి రాజు ఆర్థిక సహాయం అందజేత.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 10 :** చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన, ఒంటరి మహిళ నల్ల మంగమ్మ మంగళవారం నాడు ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది.దహన సంస్కారాలు చేయలేని స్థితిలో ఉన్న ఆకుటుంబానికి నర్సర్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి రాజు యాదవ్ పరామర్శించి దహన సంస్కారాల నియమితం ఆ కుటుంబానికి 4000 వేలరూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నల్ల వెంకటయ్య, మాజీ ఉపసర్పంచి నల్ల యాదయ్య, నల్ల దేవయ్య, జంగిటి వెంకటయ్య,నల్ల ముత్తయ్య ఎలిమినేటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ హరిహరపుత్ర
# అయ్యప్ప స్వామి సేవలో ఎమ్మెల్యే





**చండూర్ డిసెంబర్ 10 (శాసనసభ న్యూస్) :** పెద్ద అంబర్ పేట్లో,చండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుగంట సత్యం గురు స్వామి నివాసం ఉండే సదాశివ ఎవెన్స్‌లో జరిగిన శ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, చండూర్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్, జిల్లా నాయకులు కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్స్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గండూరి జానార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ 6వ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 10 :** మంచాల మండలంలోని టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులకు మంచాల మండల అధ్యక్షుడు ఎమ్. డి. అజ్మత్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి తుల్జారాం ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. టీఎస్ యుటిఎఫ్ మహాసభ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని మన్నన్ ప్రాంగణము లోని ఠాగూర్ ఆడిటోరియంలో డిసెంబర్ 14,15. వ తేదిలలో జరుగుతాయని వారు తెలిపారు. ఈమహాసభలో ఉపాద్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలు విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. టి ఎస్ యు టి ఎఫ్ ఉపాద్యాయ సంఘం రాష్ట్రములోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారము కొరకు రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వము వెంటనే నూతనపెన్షన్ విధానంరద్దుచేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ప్రభుత్వము సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు, కస్తూరిబా బాలికల ఉద్యోగ ఉపాధ్యాయులకు,అర్బన్ డెవలప్‌మెంట్ (యు. ఆర్. ఎస్) ఉద్యోగ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపచేస్తూ వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. వారికి హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు మండల యాదయ్య,శ్యామల, కోశాధికారి ప్రభు, అడిట్ కమిటి కన్వీనర్ మోహన్ గౌడ్, జిల్లా నాయకులు మోతిలాల్, వెంకట్ నర్సయ్య, ఐలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమేడు లో నా మడిగను ఆక్రమించుకున్న వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయాలి

- మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన.
- కళ్ళముందే జరిగిన అన్యాయాన్ని అధికారులు ఆపాలని మరోసారి విజ్ఞప్తి
- కేసు రిజిస్టర్ చేసి తనకు న్యాయం చేయాలంటున్న తులసి రత్నకుమారి.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 10 :** చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో నాగార్జున సాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారి రోడ్డు పక్కన నా శెట్టర్ (మడిగే)ను ఆక్రమించుకుని గత రెండు సంవత్సరాల నుంచి ఇబ్బందులకు గురిచేస్తున్న కిష్టరాయినిపల్లి గ్రామానికి చెందిన ధోతిరెడ్డి పై కేసు రిజిస్టర్ చేసి న్యాయంగా నా మడిగె నాకు ఇప్పించాలని చింతపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవా రం నుండి నిరసనకు దిగారు తులసి రత్నకుమారి. దోతి రెడ్డి అనే వ్యక్తి నా మడిగెలోకి వెళ్ళనివ్వకుండా తాళాలు వేసి బెదిరింపులకు గుర్తిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. మోసపూరితంగా తన మడిగెను అన్యాయంగా ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నందువల్ల పలుమార్లు చింతపల్లి పోలీస్ స్టేషన్, డీఎస్పీ , ఎస్పీ, కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినా అతనిపై కేసు రిజిస్టర్ చేయడంలేదన్నారు. ఇంత అన్యాయం జరుగుతున్నా కనీసం పిలిపిం చి కూడా అడగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తి అయితే తప్పులను ఇలాగే వెనకేసుకుని వస్తారా అని ఆమె ఆరోపిస్తున్నారు. చింత పల్లి మండలంలో అధికార యంత్రాంగం మహిళనని నన్ను చిన్నచూపు చూస్తూ, అధికారుల చుట్టూ ఎన్నోసా ర్లు నాకు న్యాయం చేయాలని తిరిగినా ఫలితం శూన్య మని,మంగళవారం నాడు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఒక మహిళ న్యాయం కోసం చింతపల్లి చౌరస్తాలో పోరాటం చేస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నారని, ఇప్పటికైనా ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని అధికారులు, పోలీసులు నా మడిగెను నాకు ఇప్పించి సరియైన న్యాయం చేయాలని ఆమె మరోసారి కోరారు.

## ఆశా వర్కర్లపై దాడి చేసిన పోలీసులను ఉద్యోగం నుంచి తొలగించాలి.. కేటీఆర్ డిమాండ్



**శాసనసభ / హైదరాబాద్ :** ఆశా వర్కర్లపై నిన్న ఎవరైతే దాడి చేసిన పోలీసులు ఉన్నారో వారిని ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇవాళ ఉస్మానియా ఆసుపత్రికి చేరుకున్న కేటీఆర్ నిన్న ఆశ వర్కర్ల ఆందోళనలో గాయపడ్డ వారిని పరామర్శించారు. కేటీఆర్ తో పాటు ఎంఎల్ఏ లు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. నిన్న డిసెంబర్ 9వ తేదీన సోనియా గాంధీ జన్మదినం అని చెప్పి.. కాంగ్రెస్ పార్టీ పాలన ఏడాది పూర్తి చేసుకుందని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన ఆశాలు ఆందోళన చేపట్టారని గుర్తు చేశారు. నిన్న ఆడబిడ్డలపై దమనకాండ అందరూ ఖండించారని కేటీఆర్ తెలిపారు. మగ పోలీసులు ఆడవాళ్ళని దుశ్శాసన పర్వం చూసామన్నారు. ఇదేనా హోం శాఖ తీరు అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చాక ఆశా వర్కర్లకు రూ.18వేల రూపాయలు చేస్తామని మాట ఇచ్చింది. మీరు ఇచ్చిన మాటనే కదా అన్నారు. మీ దగ్గరికి వచ్చి శాంతియుతంగా ధర్నా చేస్తుంటే.. మీరు చేపట్టిన దమనకాండ రాష్ట్రమంతా చూసిందన్నారు. రహీమ్ బీ.. సంతోష అనే ఆశావర్కర్లపై ఇష్టం వచ్చినట్టు భౌతికంగా దాడి చేశారన్నారు. పోలీసులు ఇంత నీఛంగా ప్రవర్తించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీ ప్రభుత్వం ఏం చేస్తుంది? అని ప్రశ్నించారు. మేము మానవ హక్కుల కోసం పోరాడుతామన్నారు. మానవ హక్కుల సంఘం, మహిళా కమిషన్ నీ కలుస్తామన్నారు. ఇక్కడ ఉస్మానియా ఆసుపత్రిలో వున్న వారికి వైద్యం సరిగ్గా అందకపోతే మేము ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తామని తెలిపారు. ఆశావర్కర్లకు న్యాయం జరిగేంత వరకు పోరాడతామని హామీ ఇచ్చారు. నిన్న ఎవరైతే దాడి చేసిన పోలీసులు ఉన్నారో వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది మంచి వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. గతంలో వారికి రూ.1700 జీతం ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.9.750 రూపాయలకు పెంచామన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ రూ.18 వేలకు పెంచుతాం అని, మరి దాన్ని నెరవేర్చాలని వారు అడిగారని కేటీఆర్ స్పష్టం చేశారు.

## షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) ఉప వర్గీకరణ పై అధ్యయనం

### - తెలంగాణ హైకోర్టు డిటైర్డ్ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్.



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 10 :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) ఉప వర్గీకరణ పై అధ్యయనం చేసేందుకు తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ మంగళవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణకు సంబంధించి షెడ్యూల్డ్ కులాల వారు డాక్టర్ షమీమ్ అక్తర్ కు ఫిర్యాదులను సమర్పించడం జరిగినది. మాలలు, మాదిగలు, జంగములు, చిందులు, బేడ బుడగ జంగములు, బైండ్ల, మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు డా.అక్తర్ కుఫిర్యాదులను సమర్పించి వారు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వర్గాల సామాజిక–ఆర్థిక వెనుకబాటు కారణంగా విద్య మరియు ఉద్యోగాలకు రిజర్వేషన్లు పొందడంలో ఎదుర్కొంటున్న అన్యాయాల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, జిల్లా సోషల్ వెల్ఫేర్అధికారి రామరావ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయ మూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలోని ఎస్.సి.కాలనీ సందర్శించి అక్కడి వారితో మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

## కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందుగుల ముత్యాలు మృతి బాధాకరం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు.సానుభూతి తెలిపారు





**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 10 :** కొండమల్లేపల్లి మండలానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా నాయకులు అందుగుల ముత్యాలు గారు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నల్లగొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచిన విషయం తెలుసుకొని కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్ వారి స్వగృహంలో అందుగుల ముత్యాలు భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ వారితో పలువురు మండల నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా పార్లమెంట్ కో–ఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కైజర్ ఖాన్,బంజారా సంఘం మండల అధ్యక్షులు రామావత్ లాలు నాయక్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎస్సి సెల్ నాయకులు అందుగుల లింగయ్య,వస్కుల బక్కులు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, కోట్ల జగదీశ్ పటేల్,మాజీ సర్పంచ్ రామావత్ రవి నాయక్,నీలం శ్రీనివాస్ పందుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ ఆగదు

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**శాసనసభ / హైదరాబాద్ :** కొన్ని స్వార్థ శక్తులు ఎస్సీ వర్గీకరణను ఆపాలని చూస్తున్నాయని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఇది ఆగదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మందకృష్ణ మాదిగ మాట్లాడారు. 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం వర్గీకరణను అమలు చేసినందునే అప్పట్లో ఐదేళ్లలో మాదిగలకు అనేక ఉద్యోగావకాశాలు వచ్చాయని గుర్తుచేశారు. కొందరు కోర్టును ఆశ్రయించడంతో కథ మళ్లీ మొదటి కొచ్చిందని, చివరికి సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా ఇచ్చిందని చెప్పారు. ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ వర్గీకరణకు అనుకూలమని ప్రకటించడంతోనే తాము బీజేపీకి మద్దతు తెలిపామని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. తాము ఏ పార్టీ జెండా మోయడం లేదని, వర్గీకరణకు అనుకూలంగా ఉన్న పార్టీలకు మద్దతు తెలుపుతూ వచ్చామని చెప్పారు. బీసీ నేత ఆర్.కృష్ణయ్య పదేళ్లలో నాలుగు పార్టీలు మారారని, ఆయనకు ఆయా పార్టీలు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. తానెప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని, మాదిగ బిడ్డల భవిష్యత్తు, వర్గీకరణే లక్ష్యంగా ముందుకు పోతున్నానని చెప్పారు.



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన పెద్దబావి బావి మంగమ్మ అనే ఒంటరి మహిళ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో పోరాడి మంగళ వారం ఉదయం మృతి చెందడం జరిగింది. దహన సంస్కారాలు నిర్వహించడానికి కూడా డబ్బులు లేకపోవడంతో గ్రామస్తుడు నోముల కృష్ణయ్య తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఇచ్చి గొప్పమనసు చాటుకున్నారు.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 10**

## యేకుల ప్రసాద్ ప్రమాదవశాత్తు తెలిసిన వెంటనే పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి స్పందించడం జరిగింది




**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 10 :** కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామం దేశ్ముఖ వారికుంట చెట్టు పైనుండి పడి కాలు విరగడంతో... విషయం తెలుసుకు నా పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అంబులెన్స్ మాట్లాడి చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి పంపించడం జరిగింది అక్కడ డాక్టర్లకు మెరుగైన చికిత్స అందించవలసిందిగా సూచించారు...అక్కడి నుండి డిశ్చార్జ్ అయ్యి కొండమల్లేపల్లి వారి నివాసానికి వచ్చారని తెలుసుకొని వారికి అండగా నిలిచారు ప్రసాద్‌కి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాయకులు పలకరించడం జరిగింది మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశేట్టి సుధాకర్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్, కొండమల్లెపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కైసర్ ఖాన్,కోట్ల జగదీష్,సయ్యద్ మొయిన్ పాషా తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన.. ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష



**శాసనసభ / హైదరాబాద్:** ఈ నెల 17 నుంచి ఐదురోజుల పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీఎంహెచ్ఎంసీని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు పాల్గొన్నారు.

## రేవంత్ సర్కారు కొత్త రూల్..! శాసనసభ ఆవరణలో ఫొటోలు, వీడియోల చిత్రీకరణపై నిషేధం..!







రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారు ప్రజా పాలన అంటూ గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త నిబంధనలను అమలు చేస్తున్నది. తెలంగాణ శాసనసభ ఆవరణలో ఫొటోలు, వీడియోలు చిత్రీకరణపై నిషేధం విధించింది. ఈ మేరకు శాసనసభ లాబీల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రతిపక్షాల ఆందోళనల ఫొటోలు, వీడియోలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ సర్కారు ఈ చర్యలకు దిగిందనే పలువురు విమర్శిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం నుంచి నిన్న మొన్నటి వరకు శాసనసభ ఆవరణలో ఎవరైనా, ఎప్పుడైనా ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు అవకాశం ఉండేది. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో టీవీ ఛానెల్స్ లైవ్ ఇవ్వొద్దని మాత్రం చెప్పేవారని.. ఫొటోలు, వీడియోల చిత్రీకరణపై ఎలాంటి ఆంక్షలు లేవని గుర్తు చేస్తున్నారు. తాజా కాంగ్రెస్ సర్కారు అసెంబ్లీ శీతాకాల సమావేశాల నేపథ్యంలో కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. ప్రజా పాలన అంటూ ఎక్కడికక్కడ.. నిర్బంధకాండను అమలు చేస్తున్న సర్కారుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## శాసనసభ్యుల ఓరియంటేషన్ సెషన్‌ను
## బహిష్కరించనున్న బిఆర్ఎస్



**శాసనసభ / హైదరాబాద్ :** రేపటి నుంచి (నవంబర్ 11) జరగనున్న శాసనసభ్యుల ఓరియంటేషన్ సెషన్‌ను భారత రాష్ట్ర సమితి పార్టీ బహిష్కరించనున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసారు కేటీఆర్.శాసనసభ ప్రారంభానికి ముందే మా హక్కులకు భంగం కలిగేలా స్పీకర్ వ్యవహరించారని, మొదటి రోజే మమ్మల్ని లోపలికి రాకుండా పోలీసులతో అరెస్టు చేయించారని ఆయన అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ఎత్తిచూపేందుకు నిరసన తెలిపితే అరెస్టు చేశారన్నారు. మా పార్టీ శాసనసభ్యుల అక్రమ పార్టీ ఫిరాయింపుల పైన నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని ఆయన అన్నారు.గత శాసనసభ సమావేశాల్లోనూ మా పార్టీ సభ్యుల గొంతు నొక్కేల వ్యవహరించారని, మాకు అవకాశం ఇవ్వకుండా స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించారని ఆయన అన్నారు. మా శాసనసభ్యుల్లో అతి తక్కువ మంది మాత్రమే కొత్త శాసనసభ్యులు ఉన్నారని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న స్పీకర్ వ్యవహార శైలికి నిరసనగా రేపటి నుంచి జరగనున్న ఓరియంటేషన్ సెషన్ను బహిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా స్పీకర్ పార్టీలకు అతీతంగా ఎలాంటి వివక్ష లేకుండా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## మంజీరా నదిలో మొసలి కలకలం..
## భయాందోళనలో మత్స్యకారులు, స్థానికులు



**శాసనసభ / హైదరాబాద్ :** ఇటీవల నదీ తీరాల్లో, పెద్ద చెరువులు, సరస్సుల్లో మొసళ్ల దాడులు పెరుగుతున్నాయి. అనుకోకుండా దాడి చేసే మొసళ్ల నుంచి ప్రాణాలు కాపాడడం అంటే మాటలు కాదు.ఒక్కసారి మొసలి నోటికి చిక్కితే%౯ % అంతే జీవితం మీద ఆశ వదులుకోవాల్సిందే. ఇక తాజాగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పన్యాల గ్రామ శివారు మంజీరా నదిలో మొసలి కలకలం రేపింది. ఉదయం చేపలు పట్టడానికి వెళ్లిన మత్స్యకారులకు మొసలి కనిపింది. దీంతో మత్సకారులు భయాందోళన చెందారు. నది ఒడ్డుపై మొసలి సేద తీరుతూ కనిపించడంతో స్థానికులు, మత్సాకారులు అక్కడి నుంచి పరుగులు పెట్టారు.రోజూ మంజీరా నదిలో చేపలు పట్టుకునేకి వెళతామని తెలిపారు. కానీ మంజీరా నదిలో మొసలి ఉందని గుర్తించలేక పోయామన్నారు. ఇన్ని రోజులు చేపల వేటకు వెళుతున్న మొసలిని గుర్తించలేక పోయామని అన్నారు. అధికారులు మొసలిని పట్టుకుని ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించాలని మత్సకారులు, స్థానికులు కోరుతున్నారు. మంజీరా నదిలో మొసలి ఒక్కటే వుందా? లేక ఇంకా మోసళ్లు వున్నాయా? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో స్థానిక యువత కూడా సేద తీరేందుకు వెళుతుంటారని తెలిపారు. మొసలితో ఎప్పటికైనా ప్రమాదమే అని వెంటనే అధికారులు స్పందించి మొసలిని పట్టుకోవాలని కోరారు.

## 'ప్రజావాణి' కార్యక్రమాన్ని కొనసాగిస్తాం:
## భట్టివిక్రమార్క స్పష్టీకరణ

ప్రజావాణిపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి నమ్మకం కలిగేలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామన్నారు.ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది, ప్రజల అవసరాలు తీర్చాలనేది తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రజల కోసమే ఉన్నామనే భావనను వారిలో అధికారులు కల్పించాలని సూచించారు. రాజ్యాంగ పీఠికలోని లక్ష్యాలను ప్రజలకు అందించాలని ప్రయత్నిస్తున్నామన్నారు.

## విగ్రహాల మీద ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదా..
## ఫుడ్ పాయిజన్ ఘటనలపై హరీశ్‌రావు ఆగ్రహం

సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస... విద్యార్థుల భవిష్యత్తుపై లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆయన తీవ్రంగా స్పందించారు. విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదన్నారు. కనీసం సొంత జిల్లాలోని ప్రభుత్వ స్కూల్స్, గురుకులాలను కూడా సీఎం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఈరోజు వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్రవ్యాప్తంగా ఇంకెంత దారుణ పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు.వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నప్పటికీ... విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న ముఖ్యమంత్రి మాటలు నీటి మూటలే అయ్యాయన్నారు. మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరుతో ఇంకెంత మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు కావాలి? ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి? అని ప్రశ్నించారు.

## మోహన్ బాబు, విష్ణు, మనోజ్ లకు
## రాచకొండ సీపీ నోటీసులు

- ఉదయం పదిన్నరకు విచారణకు హాజరు కావాలని ఆదేశం
- మోహన్ బాబు నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్తతలు
- నోటీసులు జారీ చేసిన రాచకొండ సీపీ





**శాసనసభ / హైదరాబాద్ :** మీడియా ప్రతినిధులపై దాడి నేపథ్యంలో ప్రముఖ నటుడు మోహన్ బాబుకు రాచకొండ సీపీ సుధీర్ బాబు నోటీసులు జారీ చేశారు. రేపు ఉదయం గం.10.30కు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. మంచు మనోజ్, మంచు విష్ణులకు కూడా విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేశారు. మరోవైపు, రాచకొండ పోలీసుల ఆదేశాల మేరకు మోహన్ బాబు, మంచు మనోజ్ లైసెన్స్ డ్ తుపాకులను ఫిలింనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కాగా,తన ఇంటి వద్ద జర్నలిస్ట్‌ల మీద మోహన్ బాబు దాడి చేసినట్లుగా ఉన్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.కాంటినెంటల్ ఆసుపత్రిలో చేరిన మోహన్ బాబు నటుడు మోహన్ బాబు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చేరారు. ఆయనకు ఆసుపత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తన పెద్ద కొడుకు మంచు విష్ణుతో కలిసి ఆయన కాంటినెంటల్ ఆసుపత్రికి వెళ్లారు. మరోవైపు, జర్నలిస్టులపై మోహన్ బాబు దాడిని నిరసిస్తూ పలువురు జర్నలిస్టులు కాంటినెంటల్ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీ భవితవ్యంపై నీలినీడలు..
## ఇండియా కూటమిలో మమతకు మద్దతు.

ఇదిలా ఉంటే, హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాత ఈ కూటమిలో విభేదాలు తారాస్థాయికి చేరాయి.మెజారిటీ పార్టీలు కాంగ్రెస్, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఇండియా కూటమిలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి(టీఎంసీ), బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి క్రమంగా మద్దతు పెరుగుతోంది. సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), ఆప్, ఉద్ధవ్ సేన, శరద్ పవార్ ఎన్సీపీ పార్టీలు ఆమెకు మద్దతు ప్రకటించాయి. ఇండియా కూటమికి నేతృత్వం వహించాలని కోరుతున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ కూడా ఆమెకు మద్దతు పలికారు.దీంతో రాహుల్ గాంధీ నాయకత్వంపై నీలినీడలు కమ్ముకున్నాయి. క్రమంగా ఇండియా కూటమిలో కాంగ్రెస్ ప్రాధాన్యం తగ్గుతూ వస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా దక్కించుకున్నప్పటికీ, ఆ తర్వాత నెలల వ్యవధిలో జరిగిన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా పరాజయం పాలైంది. కూటమిలో పెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్, దానికి తగ్గట్లుగా విజయం సాధించలేకపోయింది. ఫలితంగా కూటమిలోని ఇతర పార్టీలపై కూడా కాంగ్రెస్ ప్రభావం పడిందని మిత్రపక్షాలు చెప్పకనే చెబుతున్నాయి.ఈ రోజు లాలూ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.. " మేము మమతా బెనర్జీకి మద్దతు ఇస్తాము. ఆమె ఇండియా కూటమికి సారథ్యం వహించడానికి అనుమతించాలి" అని అన్నారు. మరోవైపు వైఎస్సార్సీపీ కూడా మమతా బెనర్జీకి మద్దతు ఇచ్చింది. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ తన ఈగోని పక్కన పెట్టి, మమతా బెనర్జీని ఇండియా కూటమికి చీఫ్‌గా చేయాలని చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ ఈ ప్రతిపాదనల్ని కొట్టిపారేస్తోంది. కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ మాట్లాడుతూ.. జోక్‌గా కొట్టిపారేశారు. బెంగాల్ బయటక టీఎంసీ ఉనికి లేని చెప్పారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ భవిష్యత్ ప్రధానిగా ప్రొజెక్ట్ చేస్తున్న రాహుల్ గాంధీకి ఈ పరిణామం విషమ పరీక్షలా మారింది. లోక్‌సభ ఎన్నికల్లో 99 స్థానాలు సాధించిన కాంగ్రెస్, బీజేపీని సొంత బలం రాకుండా, మిత్ర పక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చేలా చేసింది. ఇది ఎంతోకొంత రాహుల్ గాంధీ మైలేజ్‌ని పెంచింది. ఇదే ఊపుతో హర్యానా, మహారాష్ట్రలో గెలుస్తామని భావించినప్పటికీ, కాంగ్రెస్ బొక్కబోర్లా పడింది. ఇక జారండ్ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచినప్పటికీ, ఈ గెలుపు క్రెడిట్ మొత్తం జేఎంఎం, హేమంత్ సొరెన్‌కి దక్కింది. ఈ ఓటముల కారణంగా మిత్రపక్షాలు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని, కాంగ్రెస్ తీరును ప్రశ్నిస్తున్నాయి.

## దళారుల మాయాజాలంతో టమాటా
## టమాటా ఏ రూ.1

అయితే, మారుతున్న మార్కెట్ పరిస్థితులతో టమాటా రేటు చిన్నగా దిగొచ్చింది. కొంతకాలంగా హెచ్చు తగ్గులతో నడుస్తున్న టమాటా ధర.. ప్రస్తుతం ఒక్కసారిగా పతనమయింది. ఎంతలా అంటే.. ఊహించని రేంజ్‌లో పడిపోయింది. కిలో వంద రూపాయల వరకూ పలికిన టమాటా.. ఇప్పుడు ఒక్కరూపాయికి చేరుకోవడం టమాటా రైతులకు షాకిస్తోంది. టమాటా పండించిన రైతులను కోటీశ్వరులను చేసినట్లే, బిక్షగాళ్లను కూడా చేస్తుంది. అందుకే టమాటా ధర కొన్ని నెలలు మాత్రం పెరుగుతుంటుంది.ప్రధానంగా సెప్టంబరు నుంచి నవంబరు నెల వరకూ టమాటా ధర బాగా ఎక్కువగా ఉంటుందని వ్యాపారులు చెప్పారు. ఆ సమయంలో పంట దిగుబడి తక్కువగా ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతులు తక్కువగా వస్తుంటాయి. టమాటా ఉత్పత్తి తక్కువగా ఉండటం వల్లనే ధరలు ఆ సమ యంలో విపరీతంగా పెరుగుతుతాయి. మళ్లీ డిసెంబరు నెల నుంచి టమాటా పంట చేతికి అందుతుంది. అన్ని మార్కెట్ లో రాశులు పోసి రైతులు విక్రయించేందుకు సిద్ధమవుతుంటారు. ఈ సమయంలో టమాటా ధర తక్కువగానే ఉంటుంది. వినియోగదారుడికి కూడా కిలో ఐదు రూపాయల నుంచి పది రూపాయలకు విక్రయిస్తుంటారు. ప్రస్తుతం టమాటా ధర బాగా పడిపోయింది. పత్తికొండ రైతు మార్కెట్లో కిలో టమోటా ధర రూపా యికి పడిపోవడంతో టమోటా రైతు ఆందోళన చెందుతున్నాడు. హైదరాబాద్ మార్కెట్లో డిమాండ్ లేకపోవడంతో టమోటా ధర తగ్గిందని చెబు తున్నారు. మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని చెప్పారు.నిన్న మొన్నటి దాకా కిలో పది నుండి 20 రూపాయలు పలికిన టమోటా ధర ఇప్పుడు రూపాయికి పడిపోవడంతో రైతు లబోదిబో మంటున్నాడు. టమాటా రైతు పరిస్థితి లాటరీలాగా మారింది. కనీ సం రవాణా ఖర్చులు కూడా రావడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో టమాటా ధర కుప్ప కూలి ఒక్క రూపాయికి పడిపోయింది. కిలో టమాటా రూపాయి పలకడంతోపాటు రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. తెచ్చిన పంటను కొనడా నికి కూడా ఎవరూ ముందుకు రాకపోవడంతో టమాటాలను రోడ్డు పక్కన పారబోసి వెళ్లిపోయారు రైతులు. అయితే పలు ప్రాంతాల నుంచి భారీగా టమా టా దిగుబడి వస్తుండటమే రేటు పడిపోవడానికి కారణమని స్థానిక రైతులు అంటున్నారు. సరుకు ఎక్కువ ఉండడంతో మార్కెట్‌లో టమాటా కొనే వారు లేకుండా పోయారని చెప్తున్నారు. ప్రధానంగా సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకూ పంట దిగుబడి తక్కువగా ఉండడంతో టమాటా ధర ఎక్కువగా ఉంటుందని వ్యాపారులు అంటున్నారు.అదే సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతులు తక్కువగా వస్తుంటాయని తెలిపారు. కానీ.. డిసెంబర్ నుంచి టమాటా పంట చేతికి వస్తుండడంతో అన్ని మార్కెట్‌లలో రాశులు పోసి రైతులు విక్రయించేందుకు సిద్ధమవుతుం డడంతో టమాటా ధర తక్కువగా ఉంటుందని గుర్తు చేస్తున్నారు. మొత్తంగా.. పతనమవుతున్న టమాటా ధర రైతులకు కన్నీళ్ళు మిగుల్చుతోంది.

( మొదటి పేజీ తరువాయి )

## కేజ్రీవాల్‌కు ప్రభుత్వ క్వార్టర్
## కేటాయింపుపై కేంద్రం కీలక ప్రకటన

జైలు నుంచి ఇంటికి చేరుకున్నాక.. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆయన అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి సీటులో అతిషిని కూర్చోబెట్టారు. అనంతరం కేజ్రీవాల్ ఖాళీ చేసిన నివాసంలోకి అతిషి మకాం మార్చారు. వాస్తవానికి జాతీయ పార్టీ అధినేతగా కేజ్రీవాల్‌కు ప్రభుత్వ బంగ్లాను కేటాయించాల్సి ఉంటుంది. కానీ అప్పుడు కేటాయించలేదు. దీంతో కేజ్రీవాల్.. పార్టీ ఎంపీ అశోక్ మిట్టల్ ఇంట్లోకి మారిపోయారు. తాజాగా కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ స్పందిస్తూ.. జాతీయ పార్టీ అధినేత కేజ్రీవాల్ అర్హులని.. త్వరలోనే ప్రభుత్వ బంగ్లా కేటాయిస్తామని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మంగళవారం తెలిపారు.జాతీయ పార్టీ అధినేతగా కేజ్రీవాల్‌కు బంగ్లా కేటాయించాలని కేంద్రానికి ఆప్ లేఖ రాసింది. ఈ మేరకు కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వ శాఖకు లేఖ పంపింది. అయితే తాజాగా మనోహర్ లాల్ ఖట్టర్ స్పందిస్తూ.. ప్రస్తుతం తమ దగ్గర V మరియు VI రకం బంగ్లాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని..VII రకం బంగ్లాలు అందుబాటులో లేవని తెలిపారు.VII రకం బంగ్లాలు అందుబాటులోకి రాగానే కేటాయిస్తామని ఖట్టర్ తెలిపారు.ఇదిలా ఉంటే వచ్చే నెలలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం అన్ని పార్టీలు సన్నద్ధం అవుతున్నాయి. ఆప్ ఇప్పటికే రెండు విడతల్లో అభ్యర్థులను ప్రకటించింది. తొలి విడతలో 11 మంది, రెండో విడతలో 20 మంది అభ్యర్థులను వెల్లడించింది. ఇక కాంగ్రెస్, బీజేపీ కూడా కసరత్తు ప్రారంభించాయి. ఈసారి ఢిల్లీలో త్రిముఖ పోటీ నెలకొంది. హస్తిన వాసులు ఈసారి ఎవరికి పట్టం కడతారో చూడాలి.

## రేషన్ కార్డులతో ఆర్థిక భారం-సుప్రీం
## సీరియస్-కేంద్రానికి కీలక సూచన..!

ఆహార భద్రత చట్టం కింద కేంద్రం అందిస్తున్న ఉచిత రేషన్ పై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఉచిత రేషన్ అందించమని రాష్ట్రాలను అడిగితే, వారిలో చాలా మంది ఆర్థిక సంక్షోభాన్ని ఉటంకిస్తూ తాము చేయలేమని చెబుతారని తెలిపింది. అందువల్ల మరింత ఉపాధిని సృష్టించడంపై దృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు సూచించింది. కేంద్రం రేషన్ ఇస్తుంటే దాని కోసం కేవలం రాష్ట్రాలు మాత్రమే కార్డుల జారీకి ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందా అని కోర్టు ప్రశ్నించింది.2013లో తెచ్చిన జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం ప్రస్తుత 80కోట్ల మంది పేదలకు గోధుమలు, బియ్యంతో సహా ఉచిత రేషన్‌ను కేంద్రం పంపిణీ చేస్తోందని, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. అయినా కోటి మందిని ఈ పథకం నుంచి మినహాయించారని పిటిషనర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తెచ్చారు. వలస కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ దాఖలైన ఈ పిటిషన్‌ను కోర్టు సమీక్షించింది. తదుపరి విచారణను వచ్చే జనవరి 8కి వాయిదా వేసింది.

## అధైర్యపడొద్దు.. మీ అందరికీ అండగా నేనున్నా..
## ఆశా వర్కర్‌లకు కేటీఆర్ భరోసా

కనీసం మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు ఈడ్చుకొని వెళ్తారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లో ఆశా వర్కర్ల వేతనాలను రూ.18 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ఇప్పుడు ఏడాది పూర్తయినా ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో వారు కోఠిలోని కార్యాలయానికి వచ్చి నిరసన తెలిపితే దౌర్జన్యం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కారు చేసిన దుశ్శాసన పర్వాన్ని తెలంగాణ ఆడబిడ్డలు మరిచిపోరని అన్నారు.'మీరందరూ ధైర్యంగా ఉండండి.. మీ అందరికీ అండగా నేనున్నా..' అని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర ప్రజలకు ఆశా వర్కర్‌లు సేవలందించారని, వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ దమన కాండను చూసిన ప్రతి ఒక్కరి గుండె కదిలిపోయిందని అన్నారు. ఆశా వర్కర్‌ల తరఫున అసెంబ్లీ తాము పోరాడుతామని చెప్పారు.

## హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి మాకు వద్దు..

హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి మాకు వద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పంచామృతంతో తెలంగాణ భవన్ లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి అభిషేకం చేశారు.అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులతో రేవంత్ రెడ్డి పెట్టుకోవద్దని హెచ్చారించారు. ఉద్యమకారులతో పెట్టుకున్న వాళ్ళు ఎవరూ బాగుపడలేదన్నారు. ఉద్యమ కారులతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో నీ గురువు చంద్రబాబును అడుగు అని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి తెలంగాణ జాతరలు, ఆడబిడ్డల పేర్లు తీయలేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి కొత్త విగ్రహం పెట్టారని కవిత మండిపడ్డారు.టీజీ అని ఉద్యమంలో పచ్చబొట్టు కొట్టుకున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. టీజీని గుర్తించిన రేవంత్ ఉద్యమకారులంతా కలిసి తయారు చేసుకున్న విగ్రహం ఎందుకు మార్చారని తెలిపారు. ప్రపంచంలో అందరూ పూలతో దేవుని పూజిస్తే తెలంగాణలో మాత్రమే పూలను పూజిస్తామన్నారు. యూనిక్ ఐడెంటిటీ గా ఉన్న బతుకమ్మను మాయం చేశారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ నీ మాయం చేసి కాంగ్రెస్ గుర్తు పెట్టారని మండిపడ్డారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళలకు విగ్రహాలు%౯ % పురుషులకు వరాలు ఇస్తున్నారని తెలిపారు. బీద తల్లిని పెట్టారు%౯% తెలంగాణ మహిళలు ఎదగటం ఇష్టం లేదా? తల్లి గొప్పగా ఉండాలి%౯% కానీ మీరు కాంగ్రెస్ తల్లి నీ పెట్టుకున్నారని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి పెట్టిన విగ్రహంలో ఏం ప్రత్యేకత ఉందన్నారు. జొన్నలు, మక్కలు తమిళనాడు, కర్ణాటకలో పండించరా? అని ప్రశ్నించారు. తెలంగాణలో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మకు కాంగ్రెస్ హస్తం గుర్తు పెట్టి ఇదే తెలంగాణ తల్లి అంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ కారులకు నజరానా ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. మహిళలకు విగ్రహాలు పెట్టి పురుషులకు వరాలు ఇస్తున్నారన్నారు. బెల్లి లలిత, మల్లు స్వరాజ్యం, సంధ్య, విమలక్క, ఇతర తెలంగాణ మహిళా మణులకు గుర్తింపు ఏది? అని సీఎంను ప్రశ్నించారు.నిన్న ఆశా వర్కర్ల మీద ప్రభుత్వం చేసిన దాష్టికాన్ని ఖండిస్తున్నామన్నారు. వారికి మా పూర్తి మద్దత్తునిస్తున్నామని తెలిపారు. ఒకవైపు మహిళల పేదలుగా చూడాలనుకుంటున్న రేవంత్.. మరోవైపు మహిళలపై దాడులు చేయిస్తున్నారని కవిత మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టుకోవాలని ప్రభుత్వం గెజిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలన్నారు. ఉద్యమకాలం నాటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజలు కోరుకున్నారని కవిత అన్నారు. ప్రభుత్వం ప్రజలను భయపెట్టడం సరికాదన్నారు.